APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 18 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 163 | పేజీలు : 12 | వెల : 5/-



## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

2లో..



## బిఆర్ఎస్ ఖాతాలో ఇంద్రేశం

2లో..



## మోదీ ఛరిష్మా!

- కృత్రిమ మేథ కళ్లద్దాలు ధరించిన పీఎం
- ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన మోడీ

2లో..



## అసోంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా
- బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం

2లో..



## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడకంపై నిషేధం
- కోర్టుకు పాస్‌పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

2లో..




# కేసీఆరే.. తెలంగాణ జాతిపిత!

- ఉద్ఘాటించిన కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు
- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని



**హైదరాబాద్, నీలగిరివార్త :**
బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72వ

మిగతా 2వ పేజీలో..

# క్యాతనపల్లి

### దాడులు ప్రతిదాడుల కేంద్రంగా క్యాతనపల్లి..

- బిఆర్ఎస్ నాయకులకు ఆంక్షలు, అడ్డంకులు.
- మంత్రి వివేక్ వాహనం పై బాల్క బలగం దాడి..
- కౌన్సిలర్ల ప్రమాణం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక వాయిదా..
- కౌన్సిలర్ల గొడవ, వెనుదిరిగిన మంత్రి, ఎంపీ..
- పోలీస్ ఇంటలిజెన్స్ వైఫల్యం.
- బాల్క సుమన్ రౌడీయిజం : మంత్రి వివేక్..
- ప్రజాస్వామ్యం పరిహాసం : బాల్క సుమన్






**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఉదయం జరగాల్సిన నూతన కౌన్సిలర్ల ప్రమాణం పోలీసుల ఆంక్షలు అడ్డంకులతో వాయిదా పడింది. మంగళవారం ఉదయం బి.ఎన్.ఎస్.ఎస్. 163 సెక్షన్ అమలు కావడం పటిష్ఠ పోలీస్ బందోబస్తు నడుమ కౌన్సిలర్ల ప్రమాణం, మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం సర్వం సిద్ధం చేశారు. మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ల మధ్య ఉప్పు నిప్పుల ఉందని చెప్పేందుకు క్యాతనపల్లి ఎన్నికలు సాక్ష్యంగా నిలుస్తుంది. మంగళవారం ఉదయం బాల్క సుమన్ నివాసం నుండి క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయానికి బయలుదేరిన బి.ఆర్.ఎస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, నూతన కౌన్సిలర్లను పోలీసులు ఆంక్షల పేరిట అడ్డుకోవడంతో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సహా పెద్ద ఎత్తున నాయకులు రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు గులాబీ, సిపిఐ నాయకుల నడుమ నిముషాల పాటు విరామం లేకుండా సాగిన నిరసనలో అదే మార్గంలో మంత్రి వివేక్ అయిన కుమారుడు ఎంపీ వంశీ కాంగ్రెస్ నాయకులు రావడం జరిగింది. అప్పటికే నివురుగప్పిన నిప్పులా ఉన్న గులాబీ సిపిఐ నాయకులు

మిగతా 2వ పేజీలో..

# తొర్రూరులో హైడ్రామా!

- లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్
- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- బీఆర్ఎస్ చేజారడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి కన్నీరు



**మహబూబాబాద్, నీలగిరివార్త :**
ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీపోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను

మిగతా 2వ పేజీలో..




# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా భాగ్యనగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73వేల కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు..
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్దివారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు

మిగతా 2వ పేజీలో..

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లకుంటే తొలగిస్తాం
- నెక్లెస్‌రోడ్డులో కారు పార్కింగ్
- కొత్తగా ఎన్నికైన మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి



2లో..

# ప్రత్యూష కేసు ఫైనల్

- ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు
- నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్లశిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్‌ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్‌డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో

మిగతా 2వ పేజీలో..

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక
- ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖరులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై మంత్రుల సమీక్ష




**హైదరాబాద్, నీలగిరివార్త :**
హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి.శ్రీధర్‌బాబు,

మిగతా 2వ పేజీలో..

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

- పరీక్షకు హాజరైన 318మంది విద్యార్థులు
- 100 పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు
- 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు
- అభినందించిన బీసీ శాఖ మంత్రి పొన్నం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318మంది హాజరు కాగా వారిలో ఐదుగురు 90కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. మరో 28 మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19),సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09)

మిగతా 2వ పేజీలో..




## మొహాలీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- సిఎం మాన్ చికిత్స పొందుతున్న ఆసపత్రికి కూడా మెయిల్
- తనిఖీలు చేపట్టిన పోలీసులు

పంజాబ్ మొహాలీలోని కొన్ని స్కూళ్లకు మంగళవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటితోపాటు పంజాబ్ సీఎం భగవంత్ మాన్ చికిత్స తీసుకుంటున్న ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి.

2లో..

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

- మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



### 20న గచ్చిబౌలిలో సీఎం కప్

- ప్రారంభ కార్యక్రమానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్-26కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న

మిగతా 2వ పేజీలో..



## 101 కిలోల గంజాయి స్వాధీనం

- కొల్లూరులో అక్రమంగా నిల్వ
- ఇద్దరు నిందితులు అరెస్టు
- నాలుగు మొబైల్ ఫోన్లు సీజ్
- పరారీలో ప్రధాన నిందితుడు

2లో..




## హర్యానా నిట్‌లో మన విద్యార్థి మృతి

- ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

2లో..

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు



కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# 20న గచ్చిబౌలిలో సీఎం కప్-2026

## ప్రారంభ కార్యక్రమానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారం భంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. ÷లంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక ధృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి కోరారు.




# అసోంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

## మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా

**గౌహతి :** అస్సాం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. అస్సాం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ పరిణామం తర్వాత అస్సాం సీఎం, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ, బోరాను వ్యక్తిగతంగా కలువనున్నట్లు ప్రకటించారు. బోరా రాజీనామాపైహిమంత మాట్లాడుతూ.. భూపెన్ బోరా అస్సాం కాంగ్రెస్ లో అట్టడుగు స్థానం నుంచి ఎదిగిన ప్రముఖ హిందూ నేత. ఆయన ఆహ్వానం మేరకు ఈ సాయంత్రం ఆయనను కలవనున్నాను. బీజేపీలో ఆయన చేరితే అస్సాం, దేశ సేవలో మరింత బలం చేకూరుతుందని అన్నారు.



# 101 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, నీలగిరివార్త :** శేరిలింగంపల్లిజోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేర్లింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు పరారీలో ఉన్నాడని, ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు.



# మొహాలీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు

## తనిఖీలు చేపట్టిన పోలీసులు

**మొహాలీ :** పంజాబ్ మొహాలీలోని కొన్ని స్కూళ్లకు మంగళవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటితోపాటు పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ చికిత్స తీసుకుంటున్న ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీ సులు తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనపై మొహాలీ సీనియర్ పోలీసు అధికారి మాట్లా డుతూ 'మొహాలీలో కొన్ని స్కూళ్లతోపాటు, ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా బాంబు బెదిరింపులొచ్చాయి. వెంటనే బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టాము. బాంబు బెదిరింపులతో ఫోర్టిస్ ఆసుపత్రిలో అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతున్నాయి. అత్యవసరం కానీ సేవల్ని నిలిపివేశాము. స్కూళ్లలో కూడా తనిఖీలు చేపట్టాము' అని ఆయన అన్నారు.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

## కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు హితోక్తులు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేప థ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియ కుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసు కుంటానని ఆమెను నమ్మించి,పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయట పెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేసింది.



# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు.

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి..

పర్సం టైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం.నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఎఎస్, ఎంజెపి సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

మొదటిపేజీ తరువాయి..

ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు.

# మోదీ ఛరిష్మా!

- కృత్రిమ మేధ కళ్లద్దాలు ధరించిన పీఎం
- ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన మోదీ

**ముంబై :** భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా... కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసు కుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తా మని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.



# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుకు పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది. ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్ల కూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.



# క్యాతనపల్లి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి, ఎంపీ ప్రయాణిస్తున్న వాహనం పై బాల్క ట్రాఫిక్ కోన్ డివైడర్‌తో దాడి చేశారు. వెనువెంటనే గులాబీ దళం మంత్రి కాన్వాయ్ పై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఓ పోలీస్ తీవ్రంగా గాయపడగా, ఇద్దరు కాంగ్రెస్ యువకులు గాయాలపాలయ్యారు. మంత్రి అయిన కుమారుడు ప్రయాణిస్తున్న వాహనం అద్దాలు పగిలాయి. దాడికి ప్రతి దాడిగా కాం గ్రెస్ నాయకులు రాళ్ళు రువడంతో బిఆర్ఎస్ నేత వాహనం అద్దాలు పగిలాయి.

**కౌన్సిలర్ల ప్రమాణం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక వాయిదా..**

22 కౌన్సిలర్ల స్థానాలకు ఏడు స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకోవడం మరో కౌన్సిలర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో 8మంది కౌన్సిలర్ల కాంగ్రెస్ ఖాతాలో ఉన్నారు. బిఆర్ఎస్ పది, సిపిఐ నాలుగు పద్నాలుగు మంది అందరి ప్రమాణం అనంతరం ముక్తకంఠంతో తామే చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ అంటూ ఎక్స్‌అఫిషియో ఓటువేసేందుకు వచ్చిన మంత్రి, ఎంపీ సమక్షంలో మాకు న్యాయం కావాలి అంటూ డిమాండ్ బి.ఆర్.ఎస్, సిపిఐ కౌన్సిలర్లు. ఈ క్రమంలో కౌన్సిలర్ల నడుమ జరిగిన వివాదంతో మంత్రి, ఎంపీ మౌనంగా వెనుదిరిగి చెన్నూరు వెళ్ళిపోయారు. వివాదం కారణంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక వాయిదా పడింది అంటూ అధికారి ప్రకటన విడుదల చేశారు.

**మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియా సమావేశం..**

చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో బాల్క సుమన్ రౌడీయిజం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. తమపై కావాలనే బాల్క సుమన్ దాడులు చేసిన దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా ఉన్నాయి అని బి.ఆర్.ఎస్ హయంలోనే ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని బాల్క సుమన్ పైన పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్క సుమన్ ఐదు సంవత్సరాలు ఎంపీ, ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసాడని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో ఎవరి పైన ఒత్తిడులు లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయి అని గతంలో బాల్క సుమన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు బెదిరింపులకు పాల్పడ్డాడు అంటూ ఆరోపణలు చేశారు. బాల్క సుమన్ ప్రెస్ మీట్ పెట్టీ మేమే వారి పైన దాడులు చేస్తున్నామని అసత్య ఆరోపణలు చేస్తున్నాడని నిజంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయింది బీ ఆర్ ఎస్ హయాంలో అని అన్నారు. 144 సెక్షన్ అమలు ఉన్నప్పుడు కావాలనే గుంపులుగా ఉండి దాడులు చేశారని మున్సిపాలిటీలో మా కౌన్సిలర్ పైన దాడులు చేస్తేనే మేము బయట రావడం జరిగిందని మంత్రి వివేక్ అన్నారు. తెలంగాణా ఉద్యమంలో కోదండరాం ఇంటి తలుపులు బద్దలు కొట్టిన నీచ రాజకీయం బీ ఆర్ ఎస్ ది, బాల్క సుమన్ నీ రౌడీయిజాన్ని మానుకో నేను ఎమ్మెల్యే గా గెలిచాక ఏ ఒక్కరిని బీ ఆర్ ఎస్ కార్యకర్తల పైన కేసులు పెట్టలేదు అన్నారు. ఓడిపోయిన ఫ్రస్టేషన్ లోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు అని అన్నారు.

**ప్రజాస్వామ్యం పరిహాసం - బాల్క సుమన్..**

బాల్క సుమన్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుమన్, సీతారామయ్యా మాట్లాడుతూ మంత్రి వివేక్ పై మండిపడ్డారు. తమ కౌన్సిలర్ల పై కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఎదుట దాడి జరిగిన మాట మాట్లాడకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. 14 స్థానాలు గెలుపొందిన తమ కౌన్సిలర్లను లొంగదీసుకునే ప్రయత్నాలు చేయడం ఏమిటి అని అన్నారు. మహిళలను ఇబ్బందులు పెట్టడం ఏమిటి అని కావాలంటే ఆడుకోవాలని అప్పుడు పదవి ఇస్తామని బాల్క సుమన్ తనదైన శైలిలో మండిపడ్డారు. మంత్రి వాహనం పై బాల్క సుమన్ సహా ఇతరులు చేసిన దాడి పోలీస్ ఇంటలిజెన్స్ వైఫల్యం అనే ఆరోపణలు ఉన్నాయి. గులాబీ నాయకులు, సిపిఐ నాయకులపై పోలీసులు ఆంక్షలు పెట్టి అడ్డుకునే సమయంలో మంత్రి కాన్వాయ్ అదే మార్గంలో తీసుకు రావడం ముమ్మాటికీ పోలీస్ తప్పిదం. దాడి అనంతరం కార్యాలయం నుండి వెనుతిరిగి వెళ్లిన మంత్రి కాన్వాయ్ ను పంపిన మార్గంలో వచ్చేటప్పుడు తీసుకవస్తే దాడులు ప్రతి దాడులకు అవకాశం లేకుండా ఉండేదని తెలుస్తోంది. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న ఇంటలిజెన్స్ బృందాలకు గులాబీ దళాల నిరసనలు, రాళ్లు రువడం పై కనీస అవగాహన లేకపోవడం అసలు సమస్యకు కారణం అని మాటలు లేకపోలేదు.



# కేసీఆరే.. తెలంగాణ జాతిపిత

మొదటిపేజీ తరువాయి..

జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తిగా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలోఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ఫైటెర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతి పితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.



# బిఆర్ఎస్ ఖాతాలో ఇంద్రేశం

**సంగారెడ్డి, నీలగిరివార్త :**

జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా కిషంగుల ప్రమీల, వైస్ చైర్మన్‌గా పటోళ్ల హరీశ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇంద్రేశం పురపాలికలో మొత్తం 18 వార్డులకుగాను అత్యధికంగా 9 వార్డులను బీఆర్ఎస్ గెలుచుకోగా, ఆరు వార్డులు కాంగ్రెస్, రెండు వార్డులు బీజేపీ, ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. కానీ, నిన్న జరగా ల్సిన చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. ఇవాళ ఎన్నిక నిర్వహించగా మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.

# హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

## ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19)నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# తొర్రూరులో హైడ్రామా!

మొదటిపేజీ తరువాయి..

నర్సింహుల పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ప్రత్యూష కేసు ఫైనల్

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యూష మరుసటి రోజు మర ణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మ హత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు..తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

మొదటిపేజీ తరువాయి..

పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి సమీక్షించారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనో పాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

18.02.2026


## బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

- ప్రముఖుల, శుభాకాంక్షలు,అభినందనల వెల్లువ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైజ్ సెక్రెటరీ హరికృష్ణ చారి బృందం.తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ దంపతుల వివాహ శుభ దిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి తన మిత్రులతో సహా వెళ్లి బేరి రామచంద్ర యాదవ్ ని శాలువాతో పూల దండలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా శుభంగా లాభంగా సంతోషంగా జీవితం గడపాలని భగవంతుని ప్రార్థిస్తూ కలవడం జరిగింది వివాహం రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హరికృష్ణ చారి తో పాటు మనోజ్ కుమార్ రాధాకృష్ణ, గోపికృష్ణ, భాను ప్రకాష్, మిగతా మిత్రులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## కలకోవ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలోఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 17:**

మునగాల:మాజీ ముఖ్యమంత్రి బిఆర్ ఎస్ పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కలకోవా గ్రామశాఖఅధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న, ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు కెసిఆర్ అభివృద్ధి ప్రదాత, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం స్కూల్ బస్సులో పిల్లలకు సీట్లు,చాక్లెట్స్,పంపిణీ చేశారు,ఈసందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రసాధనకు కృషి చేసిన మహా నాయకుడు,ప్రజలు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు కోట్లాదిమంది ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో కోదాడనియోజకవర్గ బీసీ సెల్ నాయకులు సుంకరి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ డైరెక్టర్లు పత్తిపాక లక్ష్మీనారాయణ, దొంగరి మోహన్ రావు, మాజీ వార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మునగలేటి తిరపయ్య, మోదాల రామకృష్ణ, పనస శ్రీను, సిర్రా సైదులు, షేక్ లతీఫ్ పాష, ఉప్పలయ్య, కలపాల సైదులు,దొడ్డారపు సంపతమ్మ, సుంకరి వాణి, చిర్ర వంశీ,తదితరులు పాల్గొన్నారు.







## టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో

- కెసిఆర్ జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17, నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కురం రాము ఉపసర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వడ్డీబోయిన చెన్నారావు,మహంకాళి తిరుపతయ్య, చెన్నుబోయిన శ్రీనివాస్,జంపుల వెంకటేశ్వర్లు, పోతిని శీను, గుడిమెట్ల శ్రీకాంత్, వార్డ్ నెంబర్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనారు.



# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఫామ్ 6, 6 ఏ, 7, 8 పెండింగ్ లో పెట్టవద్దని ఆదేశించారు అనంతరం



ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయం డీఏఓ ఉమారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో 17 కేటాయిస్తే 39.5 శాతంతో మున్సిపల్లో 31.4 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే 60.90 శాతం గెలిచి బీసీలు సత్తా చాటారు

- 42 శాతం లేకుండ పరిషత్ ఎన్నికలు జరిపితే బీసీలు ఊరుకోరు!ఎంపీలు కేంద్రాన్ని ఒప్పించి బిల్లుల ఆమోదం చేయించాలి!లేదా రాజీనామాలు చేసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలి!
- పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తే 39.5 శాతం స్థానాలు సాధించడంతో పాటుగా, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో 31.4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బీసీల ఐక్యతతో, రాజకీయ చైతన్యంతో 60.95 శాతం సీట్లను గెలుచుకుని బీసీల సత్తా చాటడం జరిగిందని,105 మున్సిపాల్టీల్లో 64 మంది బీసీ చైర్మన్లు గా, ఏడు కార్పొరేషన్లలో 4 గురు బీసీలు చైర్మన్లు గా గెలుపొందారని బీసీల్లో ఐక్యత, రాజకీయ చైతన్యం వచ్చిందని ,బీసీలు రాజ్యాధికారం దిశగా పయనిస్తున్న విషయాన్ని ప్రభుత్వంతో పాటు అన్ని రాజకీయ పార్టీలు గమనించాలని ఈ రోజు వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో పోలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ అన్నారు.ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకునే ధాక బీసీల పోరాటం ఆగదని,బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన వాటా - కోటాకై పోరాటాన్ని కొనసాగిస్తామని,మా ఓట్లు మాకే - మా సీట్లు మాకే అనే నినాదంతో ముందుకు వెళతామని పొలాస నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ల అమలుకు కోర్టులు అడ్డుపడుతున్నాయని కేంద్రం బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించకపోవడంతో,స్థానిక సంస్థలకు కేంద్రం నుండి రావాల్సిన 2024-2025, 2025-2026 సం!! చెందిన 15 వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ!!3,000 కోట్ల నిధులు నిలిచిపోయాయన్న కుంటి సాకు చూపించి ప్రభుత్వం పంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించడమే కాకుండా, మల్లీ అదే కుంటి సాకు చూపిస్తూ పరిషత్ ఎన్నికలకు కసరత్తు చేస్తుండడం వల్ల రాష్ట్ర జనాభాలో సుమారు 2 కోట్ల పైబడిన బీసీల గొంతు కోయాడమే అవుతుందని బీసీ నేత పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్త పరిచారు.బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా,







శాస్త్రీయంగా రాజ్యాంగ బద్దంగా అమలయ్యేంత వరకు పరిషత్ ఎన్నికలు జరప వద్దని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తూపూకారి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,బీసీ జిల్లా నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్,మల్లారం లింగంపల్లి దేవయ్య,మ్యాన రాజేష్,కోరుదాల తిరుపతి, యెట్టెం సాయికృష్ణ,కుంభం రవి,బుర్ర లక్ష్మి రాజం,అన్నారపు దేవయ్య ముద్రాకోల నర్సయ్య చేను హేళపతి దండ్ల జాంపయ్య, తూమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో

- ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు- ముందుగా భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు
- తెలంగాణ చౌకులో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న... నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ముందుగా పార్టీ శ్రేణులు అందరు కలిసి భీమేశ్వరాలయంలో కోడెమొక్కు ను చెల్లించుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్లో పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు




చేసుకున్నారు. జై కేసీఆర్ జై జై కేసీఆర్ లాంగ్ లీవ్ కేసీఆర్.. అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ తెలంగాణ చౌకులో గులాబీ సంబరాన్ని నింపారు ఇచట బిఆర్ఎస్ కౌన్సిలర్లు వెంగళ అనిత శ్రీకాంత్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి వాసాల లావణ్య శ్రీనివాస్ రామతీర్థం మాధవి రాజు మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నిమ్మశెట్టి విజయ్ గోలి మహేష్ గూడూరి మధు రేగుల రాజేశం మారం కుమార్ నీలం శేఖర్ సుంకపాక రాజు కందుల క్రాంతికుమార్ వెంకట్ రెడ్డి రాజు గోస్కుల నరసయ్య కొండ కనకయ్య కొండ నరసయ్య జింగటి శ్రీనిధి సంజీవ్ సందుల మహేశ్వరి మహేష్ నామల కమలాకర్ మామిళ్ల జమున కనకయ్య పెద్ది లలిత రాజు కుమార్ పైడి సప్న శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

## - మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి



వివరించారు.ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

# ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కదం తొక్కిన కలం కార్మికులు

## - చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా...
## - సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**




హైదరాబాద్, ఫిబ్రవరి 17: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్ మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారం లోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు ,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన ఏఐటీయూసీ అనుబంధ సంఘం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ. ఈ జిల్లా జనరల్ బాడీకి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. ఎండి యూసుఫ్ హాజరై ఆయన మాట్లాడుతూ పిఎఫ్ ఈఎస్ఐ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిగంటలు పెంచడం కార్మికుల శ్రమదోడికి గురవుతున్నారని ఆయన అన్నారు కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ శానిటేషన్. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని కనీసం పిఎఫ్ పిఎస్ఐ పగటి బంద్ గా అమలు చేయాలని ఆయన అన్నారు సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుండి 12: గంటలు పని విధానాన్ని తీసుకువచ్చిందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా 12 గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫ్లమైందని ఆయన అన్నారు అంబానీ ఆదానీలకు అనుకూలంగా పనిచేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకువచ్చిందని ఆ వేతనం 18000 అని కెసిఆర్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము 21 జీవోను వెంటనే అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు 1948 కనీస వేతనం చట్టం ఉన్నదని భార్యాభర్త పిల్లలు బతకడానికి ఉన్న జీవోను కేంద్ర ప్రభుత్వం కాలరాశిందని ఆ జీవన వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు అనుగుణంగా వేతనాలు పెంచాలని




కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ దోమకొండ పిట్లం మద్నూర్ బిచ్కుంద జుక్కల్ పనిచేస్తున్న కార్మిక వేతనాలు పెంచుకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, జిల్లా గౌరవ అధ్యక్షులు.ఎల్. దశరథ్ కామారెడ్డి జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి సురేఖ జిల్లా కోశాధికారి ఎండి రఫీక్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కన్వీనర్. ఏం దేవయ్య సిహెచ్ పద్మ సునీత దేవయ్య జమున మమత పూజ రాజయ్య లక్ష్మి భారతి పాజియా సంగమేశ్వర్ బైరమ్మ ఉమేరా బేగం విజయ వాసవి స్వప్న ధనంజయ్ రాములు బాలరాజ్ స్వామి సులోచన జిల్లా కామారెడ్డి సూపర్వైజర్ ఇర్ఫాన్ వివిధ జిల్లా నుండి కార్మికులు జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆయురారో గ్యాలతో చల్లగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త: ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.**

మణుగూరు: తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధిపథాన పయనింప జేసిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఆయురారోగ్యాలతో ఎల్లకాలం చల్లగా ఉండాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మంగళ వారం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖర రావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, జిల్లాలోని అన్ని దేవాలయాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో 5,6,9 తరగతుల్లో ప్రవేశ పరీక్ష

**కోరుట్ల, నీలగిరి వార్త:**



తెలంగాణ సాంఘీక సంక్షేమ సొసైటీ గురుకులాల్లో 2026-27విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6వ తరగతి మరియు 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీసెట్ 2026 ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించ బడుతుందని పరీక్ష కోసం ఆన్ లైన్లో అప్లై చేసుకోవాలని హాల్ టికెట్ (https:/ /tgcet.cgg.gov.in/)వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జగిత్యాల జిల్లా సమన్వయ అధికారి బండి బాబు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్. పల్లా.రాజేశ్వర్ రెడ్డి

**నీలగిరి వార్త: యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కను అందజేసి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన జనగాం నియోజకవర్గం శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ డాక్టర్ పల్లా,రాజేశ్వర్ రెడ్డి



# జగిత్యాల జిల్లా లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## - పాల్గొన్నా మాజి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 17 నీలగిరి వార్త:**

ఈ రోజు తెలంగాణ జాతి పిత స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా ధరూర్ క్యాంప్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి గారు.అనంతరం వాల్మీకి ఆవాసం,మత శిశు హాస్పిటల్ మరియు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ అవారి పవిత్ర శివ కేసరి బాబు కోరుగంటి రాము హరీష్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవరం మల్కాజ్గిరిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరశురాం రెడ్డి, వెంకన్న , నర్సింగ్ రావు, ముర్గేష్, రాము యాదవ్, చిన్న యాదవ్, సైదులు, ఖలీల్, పి. శ్రీనివాస్, సతీష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, జనార్దన్, నవీన్, కుమార్, ఉపేందర్, రాములు, నక్క శ్రీకాంత్, సూరి, మల్లేష్, నర్సింగ్, బాబు, వేణు యాదవ్, రజని గౌడ్, లంబూ సాయి, సాయి, కోటేశ్వర, విక్రమ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పిట్ల శ్రీనివాస్, లింగమన, జ్ఞానేశ్వర్, ప్రదీప్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఇబ్రహీం, అనిల్ గౌడ్, రాజ్ కుమార్ తదితరులు మరియు బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ జాతిపిత, అపరభగీరథుడు,మాజీ సీఎం చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మంగళవారం రోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో తెలంగాణ జాతి పిత, అపర భగీరథుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే కృష్ణారావు అద్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు,చీరల పంపిణీ

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లిలో నీ వివిధ కాలనీలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ లను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూడ తెలంగాణ రాష్ట్ర కళ సాధ్యమయ్యేలా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహానేత కేసీఆర్. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ మేలు చేశాయి. ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అమలు చేసి వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. మహిళల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి" అని పేర్కొన్నారు. అలాగే కె సి ఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బోయినపల్లి డివిజన్‌లో తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు తమ స్వహస్తాలతో ప్రారంభించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.



# కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ చే కుట్టు మిషన్ ల పంపిణీ

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 250 కుట్టుమిషన్లను ఆయన మంగళవారం రోజు మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి చెందినట్లేనని బండి రమేష్ అన్నారు. ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వశీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగ పరుచుకుని వేగంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు , సేవా దళ్ నాయకులు మరియు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ బాపు,మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు





**- శేరిలింగంపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహణ**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజక వర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, వాలా హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ ఇంచార్జీ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్, బాలా గౌడ్, రవిసాగర్, అశోక్ సాగర్, చారి, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని రవియాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల కృషి ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నాయకులు దుర్మార్గం ఆలోచనలు మానుకోవాలి

**- ఎమ్మెల్యే కు ఒక న్యాయం, మాజీ ఎమ్మెల్యే కు మరో న్యాయమా**

**అక్రమ కేసు పెట్టి రోహిత్ రెడ్డిని అరెస్టు చేస్తే తాండూరు నిర్బంధం చేస్తాం- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

**తాండూరు, ఫిబ్రవరి 17 నీలగిరి వార్త:**

కాంగ్రెస్ నాయకులు దుర్మార్గం ఆలోచనలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్యే కు ఒక న్యాయం, మాజీ ఎమ్మెల్యే కు మరో న్యాయమా అని ప్రశ్నించారు. మంగళవారం తాండూరులోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మండలాల అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ యాదవ్, సిద్రాల శ్రీనివాస్, నర్సిరెడ్డి,వీరేందర్ రెడ్డి,శోభారాణి, మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, జావీద్, యోగానంద్, రాకేష్ గౌడ్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నేతలు లేనిపోని అబండాలు వేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మాజీలపై కేసులు పెట్టే సంస్కృతిని కాంగ్రెస్ పార్టీ తీసుకవస్తుందని విమర్శించారు. ఈనెల 13న జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలోకి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అనచరులతో లోపలికి వెళ్లడాన్ని ప్రశ్నించేందుకే రోహిత్ రెడ్డి కేంద్రానికి వచ్చారనితెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ పోలీసులు ఎలా అనుమతి ంచారని రోహిత్ రెడ్డి ప్రశ్నించడం జరిగిందన్నారు. దీనిపై రోహిత్ రెడ్డి తోపాటు మరో 9మంది నాయకులపై కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లిన కరుణం పురుషోత్తం రావు, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ తదితరులతో పాటు ఈనెల 11న వార్డు నెంబర్ 23లో పోలింగ్ కేంద్రం వద్ద వివాదం చేసిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డిపై మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు చేసిన ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. ఎమ్మెల్యే, ఆయన సోదరుడు కలిసి తాండూరులో రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో రోహిత్ రెడ్డిని అరెస్టు చేస్తే తాండూరును ఎక్కడిక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించారు. రోహిత్ రెడ్డి, అనుచరులపై పెట్టి కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.




# వీహయత్ నగర్ లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**హయత్ నగర్ నీలగిరి వార్త**

**(ఫిబ్రవరి 17)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ,తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కే చంద్రశేఖర రావు 72చ, జన్మదినం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్న గౌని శ్రీధర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో వృత్తాంజనేయ హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ వాదాన్ని ప్రజల్లోకి తీసుకొని వచ్చి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ పదాన్ని చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో హింసకు తావు లేకుండా మహాత్మాగాంధీ చూపించిన అహింస మార్గంలో సుదీర్ఘకాలం ఉద్యమం నడిపించారని అన్నారు. పార్లమెంటులో కొట్లాడి బిల్లు ప్రవేశపెట్టే విధంగా చేసి బిల్లు పాస్ అయ్యేంతవరకు గట్టి పోరాటం చేశారన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగోని అంజలి గౌడ్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి మాజీ డివిజన్ అధ్యక్షులు గుడాల మల్లేష్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్ సైలాబా ర్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- క్యాంప్ కార్యాలయం లో కేక్ చేసి సంబరాలు చేసుకున్న బిఆర్ ఎస్ పార్టీ నాయకులు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ రథసారథి కెసిఆర్ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ వాదాన్ని ప్రజల్లోకి తీసుకొని వచ్చి ప్రాణాలు లెక్క చేయకుండా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ పదాన్ని చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో హింసకు తావు లేకుండా మహాత్మా గాంధీచూపించిన అహింసా మార్గంలో సుదీర్ఘకాలం ఉద్యమం నడిపించారని అన్నారు. పార్లమెంట్ లో కొట్లాడి బిల్లు ప్రవేశపెట్టే విధంగా చేసి బిల్లు పాస్ అయ్యేంతవరకు గట్టి పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని వ్యవసాయం రంగంలో సాగునీటి కల్పన రంగంలో తెలంగాణ దేశంలో అగ్రగామిగా



నిలిచిపోయిందని అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు అమలు చేశారని, రైతుబంధు రైతు బీమా అమలు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణను సస్యశ్యామలం చేశారని అన్నారు.అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సవరాల సత్యనారాయణ, జీడి బిక్షం, పుట్ట కిషోర్, కౌన్సిలర్ ఈద ప్రవీణ్, తాహిర్ మల్సూర్, బత్తుల రమేష్, అనంతుల దుర్గాప్రసాద్, ఉప్పల ఆనంద్, బిక్కుమల్ల మంజుల ఉపేందర్,అనిల్ రెడ్డి, కొండపల్లి సాగర్ రెడ్డి, నెమ్మది భిక్షం, రాచకొండ కృష్ణ, మద్ది శ్రీనివాస్ యాదవ్,బొమ్మగాని శ్రీనివాస్, కీసర వేణుగోపాల్ రెడ్డి, బండారు రాజా, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముదిగొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అంతజేత

**- పరీక్షలపై భయాన్ని విడాలని అవగాహన**

**- పర్యావరణ పరిరక్షణ క్యాన్సర్ పై అవగాహన చేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి**

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో భయాన్ని వీడి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సన్నద్ధం కావాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 36 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. అనంతరం పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయం వీడాలని అవగాహన కల్పించారు. మరియు పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్తు నిర్దేశకులైన విద్యార్థులు పాటుపడాలని అవగాహన కల్పించి చిన్నపిల్లలలో క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలపై ఆయన అవగాహన చేశారు. తమ లయన్స్ క్లబ్ ఈ ఏడాదంతా ఈ నాలుగు అంశాలపై పాఠశాలలలో వేలాది మందికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా




యులు సైతం విద్యార్థులకు వ్యాచారచన వకృత పోటీలు నిర్వహించాలని తద్వారా విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగేఅవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి వనం శ్రీనివాసులు, ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎం.తౌర్య నాయక్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా 34 మంది కౌన్సిలర్ ల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాధి దంపతులను ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్ దంపతులు మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎలక్షన్ లో ఆర్యవైశ్య మహిళ మొరిశెట్టి నివేదిత లక్షాదిని చైర్మన్ గా ముందుగానే ప్రకటించడం వలన పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి శ్రీనివాస్ దంపతులు మరియు జూలకంటి నాగరాజు దంపతులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన మొరిశెట్టి నివేదిత లక్షాదిలను మంగళవారం సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవా సమితి కమిటీ సభ్యులు వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా, అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణ కలిగిన ఆర్యవైశ్యులకు చెందిన మొరిశెట్టి నివేదితకు మున్సిపల్ చైర్మన్ గా అవకాశం రావడం గర్వకారణమన్నారు. వీరి ఆధ్వర్యంలో సూర్యాపేట మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో స్వర్గీయ మీలా సత్యనారాయణ మునిసిపల్ చైర్మన్ గా రెండు పర్యాయాలు పనిచేసి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. శ్రీ వాసవి సేవా సమితి చేయు సేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, పోతుగంటి వెంకటేశ్వర్లు కుంచపర్తి రాజు, రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి సోమ సుమన్, కర్నాటి కృష్ణ తణుకునూరు కృష్ణమూర్తి కమిటీ సభ్యులు సోమ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి కౌన్సిలర్ లను సన్మానించిన జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రెడ్డి కులానికి చెందిన నాయకులు కలిసి మెలిసి పనిచేయాలని సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ లో కౌన్సిలర్ లు గా విజయం సాధించిన రెడ్డి కుల కౌన్సిలర్ లను ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, వెంకటి శేఖర్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి మరియు ఎల్లమ్మ గూడెం సర్పంచ్ ఊట్కూరి సందీప్ రెడ్డి లను , సూర్యాపేటకు చెందిన ప్రముఖ వైద్యురాలు కందిమల్ల ప్రజ్ఞా రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ గెలిచిన కౌన్సిలర్ లు తమ వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు. రెడ్డి కులంలోని పేదవారికి సంక్షేమ సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు గన్నా మహేందర్ రెడ్డి, దండ వెంకట రెడ్డి, గోదాల రంగా రెడ్డి, కొణతం వెంకట్రామ రెడ్డి, మద్ది సైదిరెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, కాసర్ల చంద్రారెడ్డి, కంచర్ల శ్రీధర్ రెడ్డి, కొణతం జగదీశ్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాధపురం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17**

మునగాల:మండలపరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం నాడు మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా పర్యవేక్షించినారు,ఈసందర్భంగా పలు రిజిస్టర్లనురికార్డులను పరిశీలించారుఈ సందర్భంగాలి జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలివారు దేశవ్యాప్తంగా ఫిబ్రవరిలో మూడో తరగతి విద్యార్థులకు నిర్వహించబోతున్న ప్రాథమిక అభ్యాసన అధ్యయనం పరీక్ష భాషా,గణిత,సామర్థ్యాల అమలుతీరును వివిధ బోధనోపకరణ ద్వారాబోధన చేస్తున్న తీరును విద్యార్థులు ఆశించిన స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు, మధ్యాహ్న భోజనం మంచిగా ఉందని సంతృప్తి చెందారు,(ఎఫ్.ఎల్.ఎన్.) కార్యక్రమంలో లో భాగంగా తెలుగు భాష బోధన అభ్యసన ప్రక్రియలో భాగంగా చదవటము, రాయటంతో పాటు విద్యార్థులకు పద్యాలు,తాత్పర్యాలువ్యాకరణాంశాలు కూడా అవగాహన కలిగి ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్,ఉపాధ్యాయులు వక్కవంతులభరత్ బాబు, పాల్గొన్నారు.




## అభివృద్దే లక్ష్యం గా పనిచేస్తా వార్డు ప్రజలందరికి అందుబాటులో ఉంటా

**- 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తనను రెండవ సారి గెలిపించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని 31 వార్డ్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి అన్నారు. 31 వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత ఆయన మంగళవారంనాడు వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు వార్డు ప్రజలు కౌన్సిలర్ గా తమ కుటుంబానికి అవకాశం ఇచ్చారని, మరొకసారి గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా ప్రజలకు అన్ని రకాల సేవలు అందించామని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని, 31 వ వార్డు అభివృద్ధికి అధిక నిదులు తెస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడు ఫోన్ చేసినా వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జె ఇ ఇ మెయిన్స్ - 2026 లో జయ విద్యార్థుల విజయభేరి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జె.ఇ.ఇ మెయిన్స్-2026 పరీక్షా ఫలితాలలో జయ జూనియర్కళాశాల సూర్యాపేట నుండి 23 మంది విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో 90 ఆ పైన పర్సంటైల్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. జి.శ్రీనిధి 99.39, యం.రితిన్ శెట్టి 99.23,సి.హెచ్. శివకుమార్ 99.09,యన్. సాయిరిత్విక్ 98.84, యస్.కె. నేహ 98.57, యస్. అషువర్ధన్ రెడ్డి 98.42, యం.డి హదియ 96.96, జి.వంశీ 96.09, జి.హారిక 95.92,వి. గౌతమ్ కుమార్ 95.71, డి.సిరి 95.39, బి.నవనీత 94.07యం. హర్షిత 93.95, ఆర్ మేఘరాజ్ 93.61, యం. నవ్యశ్రీ 93.91, యన్. హరిని 91.92, . హర్షవర్ధన్ 92.48, జి. మనోవర్షిత 91.9, బి. జ్ఞానసాయి 91.5, పి. అభినవ్ రెడ్డి 90.95, నాగనక్షత్ర 90.63, కె. స్నేహ 99.01, సి. హెచ్. తరుణ్ తేజ్ 90.02 తో పాటు 23 మంది విద్యార్థులు 90ఆపైన పర్సంటైల్ సాధించారు.ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను మరియు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు.



## వింగ్ రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్పరెంట్ చేసి ప్రాణాలు కాపాడిన మలక్పేట యశోద ఆసుపత్రి బృందం

**దేవరకొండ నీలగిరి వార్త**

అరుదైన ఆపరేషన్ చేసి యువకుడిని కాపాడిన మలక్పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం దేవరకొండ లో మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడారు నల్లగొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం కి చెందిన 30 ఏళ్ల యువకుడు గత సంవత్సరం యశోద హాస్పిటల్, మలక్పేట కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్స కోసం చేరాడు. దీర్ఘకాలిక మూత్రపిండా వ్యాధితో బాధపడుతున్న ఆయనకు పూర్తి వైద్య పరీక్షలు ల్యాబ్ పరిశీలకులు డోనర్ అనుకూలత పరీక్షలు నిర్వహించి అనంతరం తల్లి డొనర్గా ఏ బి ఓ కంపాటబుల్ లివింగ్ రిలేటెడ్ రీనల్ ట్రాన్స్పుంట్ చేయాలని వైద్యులు నిర్వహించారు. గత సంవత్సరం డిసెంబర్ నెల 31 ను జనరల్ అనస్థీయ కింద కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలు డాక్టర్ సూర్యప్రకాశ్ నేతృత్వంలో డాక్టర్ డి కాశినాదం డాక్టర్ యశస్వి రెడ్డి బృందం విజయవంతంగా నిర్వహించింది. యశోద ఆసుపత్రి యజమాన్యం స్పందన ఈ కేసు ద్వారా ఆఖరి దశకు చేరుకున్న కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న యువ రోగుల్లో లీవింగ్ రిలేటెడ్ రీనల్ ట్రాన్స్పరెంట్ వంటి అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్సలను సమర్థవంతంగా నిర్వహించడంలో యశోద ఆసుపత్రి హాస్పిటల్కు ఉన్న ఉన్నత స్థాయి వైద్య నైపుణ్యం మరోసారి స్పష్టమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చేతన్ వీరమోని, డాక్టర్ యశ్వస్విని రెడ్డి,యశోద ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దత్తారం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17 నీలగిరి వార్త**

లింగాల మండల పరిధిలోని దత్తారం గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాధగౌని సురేష్ గౌడ్. సీనియర్ నాయకులు భూపతిరావు. కర్ణయ్య, సహదేవ్, కృష్ణయ్య, మల్లేష్, ఉమేష్, గణేష్, మార్కం రాములు, స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.



# తాజ్పూర్ గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు
- డాక్టర్ రేఖల శ్రీనివాస్

( నీలగిరి యాదాద్రి భువనగిరి )

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బోనగిరి మండలం దాదుపూర్ గ్రామంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రేఖల శ్రీనివాస్ సర్పంచ్ శ్రీమతి సంతోషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్ పంపించేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చుకొని తప్పు చేశామని తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని రైతులకు రైతుబంధు లేదు, యూరియా బస్తాలు దొరకవు, రుణమాఫీ అసలే లేదు. దోపిడీలు, దౌర్జన్యాల కు మా పాల్పడుతూ ప్రతిపక్షాలను బెదిరిస్తూ దగాకోరు పాలనను అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని ఆయన ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు తెగించి రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ ఆయన పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.



# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు,, అనాధలకు,, సీనియర్ పాత్రికేయులు చిల్లంచర్ల హరికిషన్ జన్మదిన వేడుకలు

- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మునగాల సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ కుటుంబసభ్యులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కీర్తిశేషులు,చిల్లంచర్ల హరికిషన్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం, ఆయన కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మునగాల సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు,అనాధలకు అన్నదాన, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమంలో హరి మిత్ర మండలి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నరసింహులగూడెం గ్రామసమస్యల పరిష్కారానికి కృషి..... గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల: గ్రామంలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సర్పంచి కుంచం ఇందిరా, నర్సయ్య అన్నారు. మునగాల మండలంలోని,నర్సింహులగూడెంలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లో స్థానంలో నూతన స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అలాగే గ్రామస్థుల సహకారంతో మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు,వార్డుసభ్యులు, విద్యుత్ శాఖసిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.




# మీటర్ కార్మికులకు కనీస వేత్తను అమలు చేయాలి

- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.
- కోటగిరి వెంకటనారాయణ.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల:రాష్ట్రప్రభుత్వం మీటర్ రీడర్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక కోదాడ పట్టణ సిటీయు కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నియోజకవర్గ స్థాయి సమావేశం కే భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీటర్ రీడర్స్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారన్నారు. నెల అంతా కష్టపడి పనిచేస్తే కుటుంబం గడిచే పరిస్థితి లేదని, యాజమాన్యం కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పాత పెన్షన్ విధానం ఈపీఎఫ్ టు జిపిఎఫ్ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. పెరుగుతున్న సర్వీసుల కనుగుణంగా ఓ ఎం డి ఎం మరియు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగుల రిక్రూ



మెంట్ వెంటనే చేయాలని వారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు అన్నారు.సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని వారన్నారు. ఈసమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు. కోటగిరి భాస్కర్, పి బ్రహ్మం, షేక్ జానీ పాషా, బి రాంబాబు, కే రామారావు, ఎం నాగచారి, జే బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జిట్టా పేరు మీద క్రీడలు నిర్వహించడం అభినందనీయం

- నిర్వాహకులు నాగపురి యాదగిరిని ప్రశంసించిన వక్తలు
- విజేతలకు ట్రోఫీలను అందజేసిన సీనియర్ జర్నలిస్ట్ సొల్లేటి గోవర్ధనచారి

( నీలగిరి యాదాద్రి భువనగిరి )

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి స్మారకార్థం ఆయన అభిమాని తెలంగాణ వాది భువనగిరి మండలం హన్మాపురి గ్రామస్థుడైన రాష్ట్ర సాయి క్రీడా కారుడు నాగపురి యాదగిరి గత రెండు రోజులుగా గ్రామీణ క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని సీనియర్ జర్నలిస్టు సొల్లేటి గోవర్ధన్ చారి అన్నారు. గత రెండు రోజులుగా హన్మాపురం గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల చివరి రోజున ఆయన పాల్గొని విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ మాట్లాడుతూ యాదగిరి మొదటి నుండి జిట్టా బాలకృష్ణారెడ్డి అనుచరుడిగా ఉండి ఆయన ఆశయాలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. జిట్టా పేరు మీద క్రీడలను ఒంటరిగా ఎన్నో వ్యాయ ప్రయాసలను తట్టుకుని క్రీడలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే యాదగిరి లాంటి క్రీడాభిమానులను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గోవర్ధనాచారి పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం యాదగిరికి క్రీడల పట్ల ఉన్న మక్కువను గుర్తు చేస్తుందన్నారు. క్రీడల నిర్వాకులు యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం ఉద్యమించి ఎంతోమంది యువకులను ఉద్యమంలో



నడిపించిన యువతరం నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి తన అభిమాన నాయకుడని పేర్కొన్నారు. ఆయనకు క్రీడలు అంటే ఎంతో అభిమానం. గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆయన పేరుమీద క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలలో 24 జట్లు తలపడ్డాయని వివరించారు. విజేతలందరికీ ప్రథమ, ద్వితీయ ట్రోఫీలను అందజేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు గోపరాజు వెంకన్న పాల్గొనగా పోటీలను పి ఈ టి టీచర్లు రాము, హరి గౌడులు నిర్వహించారు.

# మునగాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్రాన్ని దశ దిశ మార్చే సత్తా కెసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే ఉంది - బిఆర్ఎస్ మునగాల మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల:చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్టం కొరకు పోరాడి రాష్టం సాధించిన తెలంగాణ జాతిపిత తొలిముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మునగాల మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, ఆధ్వర్యంలో, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పార్టీనాయకుల తో కలిసి వారిచేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్ మాట్లాడుతూ, రైతుబంధు,రైతు భీమా,గిట్టుబాటు ధరకల్పించి రైతులను రాజును చేసి దేశానికి ఆదర్శవంతగా తెలంగాణ ముఖ చిత్రాన్ని కేసీఆర్ మార్చితే షాపుల్లో ఉండాల్సిన యూరియాని యాప్లో పెట్టి రైతు బంధు వేయకుండా రైతాంగాన్ని ఇబ్బందులు పెట్టడంలో రేవంత్ నయవంచన సర్కార్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని యద్దేవా చేశారు. 420 హామీలు ఇస్తాం అని చెప్పి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిన దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ అనివిమర్శించారు.కెసిఆర్ పాలనలో ముసలవ్వలు, రైతాంగం,ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ తెలంగాణ దశ దిశ మార్చే సత్తా కెసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం చిల్లర మాటలు చిల్లర చేష్టలతో ప్రతిపక్ష నేతల



మీద కేసులు, దాడులు, అరెస్టులు, బెదిరించి రాజ్యాన్ని నడపడం తప్ప,చేసింది ఏమీలేదన్నారు. ఈక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గనాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల, తాడువాయి,సొసైటీ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,తోగరు సీతారాములు,మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు, బీసీ సెల్ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ చిన్న వెంకన్న, దొంగరి శ్రీనివాసరావు, పత్తిపాక లక్ష్మీనారాయణ, వేట శివాజీ, గౌని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారుడ.

# మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం

- మండలంలో పదవ తరగతి ఫలితాలు ప్రధమ స్థానంలో ఉండాలి
- తహసిల్దార్ వి సరిత
- పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పదవ తరగతిలో 100% ఫలితాలు రాబట్టాలి
- ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్,

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల: మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం, ఎం.ఈ.ఓ. పిడతల వెంకటేశ్వర్లు, సమక్షంలో ఎస్ఎస్సి ఫలితాల మెరుగుకై మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పిల్లలకు ప్రత్యేక తరగతులను తీసుకొని సబ్జెక్టు ఉపాధ్యాయులతో విద్యార్థులలోని లోపాలను గుర్తించి వాటి మెరుగుకై కృషి చేయాలని జిల్లాలో మన మండలం ముందంజలో ఉండాలని తెలియజేశారు. తహసిల్దార్ వి సరిత మాట్లాడుతూ, కలెక్టర్ గారి ఆదేశానుసారం ప్రతి విద్యార్థి 70 శాతం మార్కులతో 100% రిజల్ట్ తో జిల్లాలో ప్రథమస్థానంలో ఉండాలని అందుకు ప్రతి విద్యార్థి ఇష్టపడి కార్యాచరణ రూపొందించుకొని బాగా చదవాలని తెలియజేశారు. ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ



చేస్తూ సబ్జెక్టు ఉపాధ్యాయులతో అభ్యాస దీపికలను బాగా విద్యార్థులచే అభ్యసన చేయించి ఉత్తమ ఫలితాలను పొందేలా కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని తెలియజేశారు. 19-02-2026 నుండి 20-02-2026 వరకూరాజ ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ఉంటుందని తెలియజేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ప్రేరణ పై పోటీ పరీక్షల నిర్వహించి ప్రతి పాఠశాల నుండి ఒక బాలికను ఒక బాలురను జిల్లాకు పంపించవలసినదిగా తెలియజేశారు.ఇట్టి సమావేశంలో నేలమర్రి, ముకుందాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, టి ఎస్ ఎం ఎస్ ప్రిన్సిపాల్ వివిధ పాఠశాలల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొని తగు సలహాలను సూచనలను చేయడం జరిగింది.

# ముడుమాల పాఠశాల ఆదర్శ పాఠశాల

- జిల్లా విద్యాశాఖాధికారి యం గోవిందరాజు

కృష్ణ నీలగిరివార్త:




మండలంలోని ముడుమాల్ లోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు , మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు,ఎఫ్ఎల్ఎస్,మాక్ టెస్ట్ 1, 2 ఫలితాలు ఏఐ ఏఎక్స్ఎల్ ల్యాబ్,సీసీటీవీ ఆర్వో వాటర్ ప్లాంట్ తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ను అభినందించి ఆదర్శ పాఠశాలగా తయారు చేయడంపై కొనియాడారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అనంతరం రికార్డు రిజిస్టర్లను డీఈఓ పరిశీలించారు.పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దనరెడ్డి, జిల్లా మధ్యాహ్న భోజన ఇంచార్జీ యాదయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్, శిరీష,సోఫి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేసిన పోరాటయోధుడు





- తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతికగా నిలిచిన నాయకుడు
- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17, నీలగిరి వార్త న్యూస్:-**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ చిత్రపటానికి పూలమాలను వేసి కేక్ కట్ చేసిన మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు,ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గం నాయకురాలు మరియు అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేసిన పోరాట యోధుడు కేసీఆర్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించాలని కోరుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు భూపతి రావు, పర్స మాధవ్, వెంకటేశ్వర్లు,రామకృష్ణ, అప్పారావు, పెంట్లం సర్పంచ్ కారం శివ,ఉపసర్పంచ్ తేజవాత్ వస్రం, మాజీ సర్పంచ్ సున్నం చిరంజీవి,మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,చల్లా రాంబాబు, పెదగొండ పుల్లారావు, కెసిఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలనగర శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

- ఫిబ్రవరి 24 నుండి మార్చ్ 1 వరకు జరిగే బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన
- దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని బట్టల బజార్ ప్రాంతంలోని బాలానగర శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఈ నెల 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 వరకు బ్రహ్మోత్సవాల సందర్బంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చే కరపత్రాల ఆవిష్కరణ చేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన్నారు ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చెయ్యాలని కార్యనిర్వాహనాదికారి ఎలాపాటి రత్నాకర్ రెడ్డి తెలియజేశారు.






# వరంగల్ నగరంలోని 40వ డివిజన్లో

- ఘనంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి నాటి ఉద్యమ నేత బి ఆర్ ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి శక్తి సామర్థ్యాలు కలుగటానికి దేవుని కృప కలగాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఉర్సు ఆర్య సమాజం మందిరంలో గుడిమల్ల వేద ప్రకాష్ మంత్రోచ్చారణతో కార్పొరేటర్ మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు దేవయాగం నిర్వహించి కేకు ను కట్ చేసి పండ్లను పంచి మంకీ ఫుడ్ కోర్ట్ లో మొక్కలను నాటి నారు కెసిఆర్ జన్మదిన సందర్భంగా శరత్ మార్బ్ల విజన్ హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించినారు కేర్ డయాబెటిస్ సెంటర్ ద్వారా 110 మందికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కెసిఆర్ కెసిఆర్ అంటేనే తెలంగాణ అందుకే తెలంగాణ జాతిపిత గా కెసిఆర్ గుర్తింపు పొందుతున్నారని ఆయన అన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ గారే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని హామీలు గుప్పించి ఏ ఒక్కటి నెరవేర్చకుండా బి ఆర్ఎస్ పార్టీ నాయకులపై లేనిపోని నిందారోపణలు కుట్రలు పన్నుతున్నారని అటువంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి నాయకులు వనం కుమార్ మరుపల్ల గౌతం పోలె పాక రాజన్ బాబు శెట్టి మోహన్ సాదుల రంజిత్ కుండె రాజు టం టం నరసింహ,చీర రమేష్, గోనె మధు, ఆవు నూరి ఐలేశం, కల్యాణపు వెంకటేశ్వర్లు, గుడిమళ్ళ శ్రీనివాస్, దాసరి రాజు, గుడిమల్ల ప్రభాకర్, నరిగె సదానందం, మహిళా నాయకురాళ్లు గుల్ల పెళ్లి కర్ణ, ఎండి వహీదా, ఆవునూరి సునీత, ఎలుగల మానస, అస్మ సమీనా పుట్ట బత్తుల స్రవంతి, గౌడ సరోజన, కెంచ పద్మ, కంచ సమత, బిల్ల పుష్పమ్మ,అన్న రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను హనుకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.జడ్జి ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరుపరిచి నర్సంపేట జైలుకు తరలించునట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# రైతాంగ ఐక్య ఉద్యమాల బలోపేతానికై వరంగల్లో జాతీయ మహాసభలు

- మోడీ వాణిజ్య ఒప్పందాలతో దేశీయ రైతుల దివాలా.
- ఏఐకేఎఫ్ జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో ప్రొఫెసర్ వినాయక రెడ్డి, కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ కే వీరస్వామి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పాలకుల రైతు వ్యతిరేక వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త రైతాంగ ఐక్య ఉద్యమాలను ఉధృతం చేసేందుకు మే 12 13 14 తేదీల్లో వరంగల్ లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టిఎస్డిఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీరస్వామి పిలుపునిచ్చారు.మంగళవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రైతు మహాసభల జయప్రదానికై ఆహ్వాన సంఘం సమావేశం ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ చారుబౌలిలోని నోబుల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వినాయక రెడ్డి, కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ వీరస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశీయ రైతులను దివాలా తీయించి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగంపై సుమారు 70 శాతం మంది ప్రజానికం ఆధారపడి జీవిస్తున్న కేంద్ర బడ్జెట్ లో మాత్రం కేవలం మూడు శాతం మాత్రమే నిధులు కేటాయించడం రైతుల వ్యవసాయంపై కేంద్రానికి ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుంది అన్నారు. పంటలు పండించడానికి కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు యంత్రాలు ధరలు విపరీతంగా పెంచి రైతులు పండించిన పంటలకు మాత్రం కనీస మద్దతు ధర చట్టం చేయకుండా నష్టపోయే విధంగా మార్కెట్ వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమని అలాంటి రైతాంగ ఉద్యమాల నిర్మాణం కోసం ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలని దేశవ్యాప్త పోరాటాలను నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో రైతాంగాన్ని రాజకీయాలకతీతంగా ఐక్యం చేసేందుకు ఉత్తర భారత దేశంలోని జమ్మూరి కిసాన్ సభ (జే కే ఎస్) అఖిలభారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) ఐక్యమవడానికి మే 12, 13,14 తేదీల్లో పోరాటాల గడ్డ వరంగల్లో జాతీయ రైతు మహాసభలను నిర్వహించడం ఎంతో హర్షించదగినవని ఈ మహాసభల జయప్రదానికై రైతు శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజానికం రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ గాదగోని రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు తుకారాం నాయక్ ఎండి ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు గోనె కుమారస్వామి నర్రా ప్రతాప్ వంగల రాగసుధ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున,కుంభం సుకన్య, మంద రవి, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్ కనకం సంధ్య, నేల రవీందర్, మాస్ సావిత్రి, పోతుకంటి కాశి,కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, మాలోత్ ప్రత్యూష,మహమ్మద్ మెహబూబ్ భాష,గనిపాక ఓదేలు, ఐతం నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజు, చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ క్రీడల్లోనే తొలి గోల్డ్ మెడల్ తో బోణి కొట్టిన వరంగల్ కమిషనరేట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



నేటి నుండి ప్రారంభంగానున్న నాలుగోవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ డ్యూటీ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు బంగారు పతకంతో బోణి కొట్టారు. ఈ క్రీడల్లో మొదటగా నిర్వహించిన పది కిలోమీటర్ల పరుగు పందెంలో వరంగల్ రిజర్వ్ విభాగానికి చెందిన గూగులోత్ మౌనిక 10 కిలో మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పతకాల ఖాతా ప్రారంభించింది. ఈ మెడల్ సాధించిన మౌనికను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి- 17**

సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ కు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్‌కు సిఎం రేవంత్ తదితరుల శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17 నీలగిరి వార్త**

ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా చేసిన ప్రకటనల్లో వారు ఆకాంక్షించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పలు రాజకీయ పార్టీల నేతలు, సినీ తారలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏపీ ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, కేంద్ర మంత్రి బండి సంజయ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, విజయ సాయి రెడ్డి మెగాస్టార్ చిరంజీవి తదితరులు ఉన్నారు. కకాగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నేటి నుంచి రంజాన్ పండుగ నెల ప్రారంభం సందర్భంగా

- పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సహకారాన్ని అందించాలని వరంగల్ సిపి ని కలిసిన. - వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయుబ్,మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేటి నుంచి ప్రారంభం కానున్న రంజాన్ నెల ఉపవాసాల సందర్భంగా వరంగల్ మండి బజార్ మర్చంట్ అసోసియేషన్ వారిని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ తో కలసి సిపి ని కలవడం జరిగిందని . ప్రతి సంవత్సరం లాగే పవిత్రమైన రంజాన్ మాసంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గతంలోగా ప్రశాంతమైన వాతావరణంలో రంజాన్ ఉపవాసాల నెల జరుపుకునే విధంగా ప్రభుత్వము పోలీస్ యంత్రాంగము మున్సిపాలిటీ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయాలని మరి ముఖ్యంగా రంజాన్ మాసంలో 24 గంటల పర్మిషన్ ఇవ్వాల్సిందిగా వరంగల్ సిపి సంప్రీత్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్. మర్చంట్ అసోసియేషన్ వారు కలసి మర్యాదపూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరిగినది ప్రతి సంవత్సరం లాగే అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ మా డిపార్ట్మెంటు మీకు సహకారం తప్పక ఉంటుందని. సిపి సంప్రీత్ హామీ ఇవ్వడం జరిగింది. వరంగల్ మున్సిపల్ కమిషనర్ ఏ రోజు చెత్త ఆరోజు శుభ్రం చేసుకుంటూ నగరంలోని అన్ని మసీదుల కూడా లైట్లను అన్ని విధాల ఏర్పాట్లను చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం సహకారంకు అధికారులకు మర్చంట్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం కలిసిన వారిలో మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు రహీం,ప్రధాన కార్యదర్శి రఘురాం,క్యాషియర్ ఎజాజ్, కొయ్యడ ప్రభాకర్, కమల్ పాషా గ మర్చంట్ సభ్యులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పుట్టినరోజు తుల్జా భవానికి ప్రత్యేక పూజలు చేసిన పరమేశ్వరి నరేందర్

**శంషాబాద్. ఫిబ్రవరి 17. ప్రజాసాక్షి.**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహారాష్ట్రలోని తుల్జాపూర్ తుల్జా భవాని మాతకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వరి నరేందర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని కోరుతూ అమ్మవారికి పూజలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణను సాధించిన తెలంగాణ యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు తెలిపారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై జనారంజకమైన పరిపాలన అందించిన ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నా బూతు నా భవిష్యత్తు అనే విధంగా కొనసాగుతున్నాయని తెలిపారు.



# శంషాబాద్ మండల్ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి చేయూతనిచ్చిన టిఆర్ఎస్ నాయకులు

**శంషాబాద్. ఫిబ్రవరి 17. ప్రజాసాక్షి.**

శంషాబాద్ మండలం పెద్దతుప్ర గ్రామం లోని మరియ సదన్ వృద్ధాశ్రమం లో పెద్దతుప్ర బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యములో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం నిర్వహించారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేశారు. మండల్ పార్టీ అధ్యక్షుడు మోహన్రావు 5001 వార్డ్ సభ్యులు డి నరేష్ 5001 మొత్తం 10.002 రూపాయలు ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ చేతుల మీధుగ వృద్ధాశ్రమానికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిల్కమర్రి నరసింహా , మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు , మాజీ జెడ్పిటిసి భుర్కుంట సతీష్ . గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్ , ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్ గారు, వార్డ్ సభ్యులు డి.రాజు , డి నరేష్ , ఎన్. చెన్నకేశవ్ , ఎన్. అశోక్ , మాజీ ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా

- కదం తొక్కిన కలం కార్మికులు.
- సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వాహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల



సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూ జేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభ రావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి, శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# అక్రిడేషన్ల జారీలో నిబంధనలు మార్చాలి

- చిన్న పత్రికలకు జిల్లాల్లో కార్డులు లేక పోవడం అన్యాయం
- డెస్కు జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ లు ఇవ్వాలి - ఇండిపెండెంట్ జర్నలిస్టుల విషయంలో - బరల్ గా ఉండాలి
- డబ్ల్యూ జే ఐ జిల్లా కన్వీనర్ ఆనంద్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 17**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025' లో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయి. వీటిని వెంటనే పరిష్కరిస్తూ సవరణలు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు ప్రస్తుత నోటిఫికేషన్ లో 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే లేవు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారు.ఫోటో గ్రాఫర్ కు కూడా కార్డు లేకపోవడం సోషనీయమన్నారు. 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని. ఈ మూడు కేటగిరీల్లో డెస్క్ జర్నలిస్టులకు, జిల్లాలో ప్రచురణ కేంద్రం వుంటే ఒక్కొక్క కార్డు ఇస్తున్నారని పేర్కొన్నారు ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరి పోవు. ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని ఆయన కోరారు. డెస్కులో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి. 'మహిళా జర్నలిస్టులు 33 శాతం లేని చోట ఆ కార్డులను మిగిలిన డెస్క్ జర్నలిస్టులకు ఇవ్వాలని నిబంధనల్లో 'మాండేట్' అన్న పదాన్ని తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అక్రిడేషన్ కార్డులు పొందాలంటే, ఇండిపెండెంట్ (ఫ్రీలాన్సర్) జర్నలిస్టులు 5 పాత కార్డులతో పాటు 6 నెలల్లో ప్రచురితమైన 20 బై లైన్ వార్తా క్లిప్పులు సమర్పించాలని నిబంధన పెట్టారు. ఆ క్లిప్పులు కూడా బిగ్, మీడియం పత్రికలకు చెందినవై వుండాలన్నారు. అయితే, ఇండిపెండెంట్ జర్నలిస్టులందరూ బిగ్, మీడియం పత్రికలకు ఆర్టికల్స్, వార్తలు రాసే అవకాశం రాదు. వాటికి బదులుగా, సీనియర్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, డిజిటల్ మీడియాలో వార్తలు రాస్తుంటారు. అందువల్ల, ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలకు ఏ వేదికను ఉపయోగించుకున్నా , వార్త ఎక్కడ ప్రచురితమైనా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు న్యూస్ వెబ్ సైట్లకు గడిచిన 6 నెలల్లో ... నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలన్న నిబంధన కూడా సరైంది కాదు. డిజిటల్ మీడియాలో ఒక యూనిక్ విజిటర్ ఒక పేపర్ సబ్ స్క్రైబర్ తో సమానం. 2.5 లక్షల సర్క్యులేషన్ వున్న పత్రికలనే పెద్ద పత్రికలుగా గుర్తించినప్పుడు. ఒక వెబ్ సైట్ కు నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్



వుండాలని నిబంధన పెట్టడం సమంజసం కాదని అన్నారు ఇది పెద్ద పత్రికల సర్క్యులేషన్ కన్నా (డబుల్) చాలా ఎక్కువ. ఈ సంఖ్యను బాగా తగ్గించాలని కార్డుల సంఖ్యను పెంచాలని కోరారు కేబుల్ టీవీ జర్నలిస్టులకు ప్రసార కేంద్రంలో (జిల్లాలో) 3 అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఇస్తున్నారని వాటిని గతంలో లాగా 4 కార్డులకు పెంచాలని నియోజక వర్గ కేంద్రాలకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఆనంద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# పేద కుటుంబానికి 'యలమందల' ఆపన్నహస్తం

- నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, 2వేలు నగదు
- పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 17 :**

ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మాన మత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం, 1వ డివిజన్ కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం జరిగి కాలు ఇంపెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యంతో పాటు 2వేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాన్ని ఆదుకోవడంతో గ్రామస్తులు ఎలమందను అభినందించారు మానవత్వం ఇంకా బ్రతికే ఉంది. మంచి మనసులు మన మధ్యనే ఉన్నారని



గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బనపల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, కె. సి. ఆర్, జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిది ఫిబ్రవరి 17, పినపాక ప్రతినిధి.**




ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు & పినపాక మాజీ శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు తెలంగాణ అభివృద్ధి ప్రదాత జాతిపిత తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72,వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పాలు పండ్లు బ్రెడ్ వృద్ధులకు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు,సూదిరెడ్డి గోపిరెడ్డి,నక్కనబోయిన పాపారావు.

# డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

**కోటగిరి, పోతంగల్ ,ఫిబ్రవరి 17, నీలగిరి వార్త ప్రతినిధి.**

నిజామాబాద్ జిల్లా, పోతంగాల్ మండలం హెగ్డాలి గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సెండ్ కం ఫెర్టిలైజర్ డ్రాయింగ్ డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి–పొడి పద్ధతి తో ( ఏ డబ్ల్యు డి పైపు) నీటి యాజమాన్యం వంటి ఉపయోగాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.

**ఈ ఆధునిక పద్ధతుల ద్వారా:**

పెట్టుబడి భారం తగ్గడమ్ కూలీల ఖర్చు సుమారుగా 8,000 వరకూ ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడంఏ డబ్ల్యు డి (అలాంటి నెట్ వర్కింగ్ అండ్ డ్రైఇంగ్ ) పద్ధతిలో నీటి వినియోగం నియంత్రణలో ఉండడంవంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. వాతావరణాన్నీ కాపాడడం, వరి పొలం లో విషవాయువులను తగ్గించడం.అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు



చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఇందుధర్, శ్వేత మరియు ఏఈవో శంకర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు కావేరీ , అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్ ,లక్ష్మణ్ గ్రామ సర్పంచ్ రామోజీ నాగరాజ్, సేవ కార్యకర్త తోట శ్రీకాంత్ , పట్టేపు సుభాష్, వినోద్, సాయిలు, శంకర్ , శివరాజ్ పాటిల్, పోతుల విఠల్ గ్రామ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ప్రముఖ వ్యాపారవేత్త మొగిలిపల్లి శంకరయ్య కన్నుమూత: వైశ్య సమాజానికి తీరని లోటు

**నీలగిరివార్త కామారెడ్డిజిల్లా ప్రతినిధి.**

కామారెడ్డి గంజి వర్తక సంఘం అధ్యక్షులు, ప్రముఖ సామాజిక కార్యకర్త మొగిలిపల్లి శంకరయ్య గారు ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం (లేదా సంబంధిత రోజు) తుదిశ్వాస విడిచారు. శంకరయ్య మరణ వార్త తెలియగానే కామారెడ్డి వ్యాపార వర్గాల్లోనూ, వైశ్య సమాజంలోనూ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

**సేవలో అగ్రగామి.. ఐక్యతకు చిరునామా:**

శంకరయ్య కామారెడ్డి గంజి వర్తక సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వ్యాపారుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారు. వర్తకుల మధ్య ఐక్యతను పెంపొందించడంలోనూ, వ్యాపార రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలోనూ ఆయన చేసిన కృషి మరువలేనిది. తన సౌమ్యతతో, చిరునవ్వుతో అందరినీ కలుపుకుపోయే ఆయన వ్యక్తిత్వం ఎందరికో స్ఫూర్తినిచ్చేది.

**వైశ్య సమాజానికి మార్గదర్శి:**

కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, వైశ్య సమాజ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆయన పెద్దపీట వేశారు. కులమతాలకు అతీతంగా అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే గొప్ప మనసు ఆయనది. వైశ్య సమాజం పట్ల ఆయనకున్న అంకితభావం, కట్టుబాటు చిరస్మరణీయం.

**ప్రముఖుల సంతాపం:**

శంకరయ్య గారి మరణం పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుమారులు మొగిలిపల్లి భూమేష్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన



మరణం కామారెడ్డి పట్టణానికి, ముఖ్యంగా వైశ్య సమాజానికి ఒక తీరని లోటు అని వారు కొనియాడారు.

# శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ మందార 11 వార్షికోత్సవ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ హాజరయ్యారు

**బాన్సువాడ, ఫిబ్రవరి 17, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం సేవాలాల్ తండా,డిపో తండాలో జరిగిన శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం 11వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, సేవలాల్ తండా, డిపో తండా నాయకులు పీర్యనాయక్, గోపి నాయక్, కారోబారిలు రవి నాయక్, బన్సీ నాయక్ మరియు బంజారా సోదర సోదరీమణులు.మొదటగా శ్రీ జగదంబా మాత – సేవాలాల్ మహారాజ్ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉదయం నుంచి జరుగుతున్న యాగం చివరి ఘట్టం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో బంజారా యువజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యల్లారెడ్డిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఐదుగురికి జైలు శిక్ష

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై యల్లారెడ్డి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు కోర్టు జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు యల్లారెడ్డి ఎస్.హెచ్.ఓ (ఎస్సై) బి. మహేష్ తెలిపారు.

**కోర్టు తీర్పు వివరాలు:**

పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురు నిందితులను మంగళవారం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. సుష్మ గారి ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితులకు ఈ క్రింది విధంగా శిక్ష ఖరారు చేశారు:

– శిక్ష: ఐదుగురు నిందితులకు ఒక రోజు జైలు శిక్ష.

– జరిమానా: ఒక్కొక్కరికి ₹1,100/– వంతున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

**శిక్ష పడిన వారు వీరే:**

– గడ్డం లక్ష్మయ్య (42), మల్లైపల్లి.
– రెడ్డి రాజేష్ (45), గోపాల్‌పేట్.
– ఉదాత సాయిలు (42), బ్రాహ్మణపల్లి.
– బండమీది సాయిబాబు (45), దావల్ మల్కాపల్లి.
– కత్రోత్ రాజు (29), పిప్పిరాయల్ తండా (నిజాంసాగర్).

(వీరంతా వృత్తిరీత్యా వ్యవసాయదారులు).

**పోలీసుల హెచ్చరిక:**

ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ మహేష్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.



# నూతన కౌన్సిలర్ల కు సన్మానం చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

ఇటీవల జరిగిన కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ముగ్గురు నూతన కౌన్సిలర్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత, 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమిది మహేష్, 21వ తాటి లావణ్య ప్రసాద్ లను పీసీసీ ప్రధాన కార్యదర్శి సన్మానించారు. వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కు పెద్దపీట వేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కోరారు. వార్డుల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని కోరారు.



# జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బీసీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి జక్కుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ... బీసీ వర్గాల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ మంజుల శంకర్, 12వ వార్డు కౌన్సిలర్ ఎరుకల దశరథం, సోమర్యాగడి తండా సర్పంచ్ ప్రియాంక గణేష్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు, ప్రముఖ పత్రికా రిపోర్టర్ నీల రవి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో

- ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు
- ముందుగా భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ చౌకులో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న... నాయకులు తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ముందుగా పార్టీ శ్రేణులు అందరు కలిసి భీమేశ్వరాలయంలో కోడెమొక్కు ను చెల్లించుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్లో పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై కేసీఆర్ జై జై కేసీఆర్ లాంగ్ లీవ్ కేసీఆర్.. అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ తెలంగాణ చౌకులో గులాబీ సంబరాన్ని నింపారు ఇచట బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 08 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలోరాజన్న జిల్లా లైబ్రరీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ నూతన మున్సిపల్ అధ్యక్షులు పుల్కం రాజు ఉపాధ్యక్షులు నారల శేఖర్ మరియు పాలకవర్గం కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు జిల్లా అధికారులు వాల్ బాల్ సంబంధించిన క్రీడాకారులు తదితరులు అందరు పాల్గొన్నారు.









# తాడ్వాయి మండలంలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్.**

జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు, జిల్లా ఉన్నత పాఠశాల లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఎస్ కె మహమ్మద్ రఫీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏఎంవిఐ ఎస్ కె.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. కె. ఉదయ్ కుమార్ ఏఎంవిఐ రాహ్ వీర్ స్కీమ్ మరియు గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.



# ఆర్చి బిషప్ గా డాక్టర్ గెడ్డం విలియమ్స్, మనస్సే బాబు నియమకం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు: ఆర్చి బిషప్ గా డాక్టర్ గెడ్డం విలియమ్స్ బిషప్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ గా బిషప్ డాక్టర్ గెడ్డం మనస్సే నియామకం ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా బిషప్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కొవ్వూరు మండలం వాడపల్లి సంపూర్ణ ప్రార్ధన మందిరంలో జరిగింది బిషప్ బల్ల క్రిస్టియన్ పాల్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా బిషప్ కౌన్సిల్ చైర్మన్ బిషప్ కైకారపు జోసెఫ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ వైస్ చైర్మన్ అయిన మత భోధకుడు, విద్యావేత్త, నిగర్వి, పేదలపాలిట పెన్నిధి ఎల్ సి ఓ ఎం ఓ పి యం ఇంటర్నేషనల్ ఫౌండర్ &ప్రెసిడెంట్ ఎప్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సేవామూర్తి అయినటువంటి గెడ్డం విలియమ్స్ కు ఆర్చి బిషప్ గా 60 మంది బిషప్ లు చేతుల మీదుగా అభిషేకించారు. ఈ కార్యక్రమానికి ఎల్ సి ఓ ఇంటర్నేషనల్ డైరెక్టర్, ఎప్రాయిము గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత యువ పారిశ్రామికవేత్త గోల్డెన్ నంది అవార్డు గ్రహీత బిషప్ డాక్టర్ గెడ్డం మనస్సే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు బిషప్ యజ్జల బాలరాజు, బీర నవీన్ కుమార్, ఏ డేవిడ్ రాజు, కె డేవిడ్ రాజు సిహెచ్ జాన్ మిల్లంగటన్ పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు కలసి మనస్సే కి నేషనల్ వైస్ చైర్మన్ గా నియామక పత్రము అంద జేశారు ఈ కార్యక్రమం లో అంతర్జాతీయ సువార్తగాయకులు డాక్టర్ గెడ్డం మధుబాబు ఎల్ సి ఓ ఎం ఓ పి యం సేవకులు పాల్గొన్నారు విలియమ్స్ మనస్సే కి పలువురు స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రాబోవు పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు నూలు వెంకటరత్నం సత్రం అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా సిఫార్సు చేయాలని కోరుతూ సత్రం ధర్మకర్తల మండలి చైర్మన్ నాళం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంగళవారం రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి కి వినతిపత్రం అందజేశారు. సామాన్యులకు అందుబాటులో ఉండే కళ్యాణ మండపంలో పార్కింగ్ టైల్స్, షెడ్ నిర్మాణం, మండపంపై గదులు నిర్మాణం, సెంట్రల్ ఏసీ ఏర్పాటు, పక్కనే ఉన్న మద్దూరి నరసింహారావు సత్రం స్థలంలో వంటశాల నిర్మాణం చేయాల్సి ఉందని ఎంపీ దృష్టికి తీసుకు వచ్చారు. పుష్కరాల నేపథ్యంలో దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఈవో బాలకృష్ణ ట్రస్ట్ సభ్యులుబాలదరి ఉమాపతి కె నవ్య మదిరెడ్డి కృష్ణవేణి పాల్గొన్నారు.



# సొసైటీ ద్వారా 20 కోట్ల రైతు రుణాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు: కొవ్వూరు మండలం ఆరికరేవుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ సభ్యుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, 2025-26 ఆర్థిక సంవత్సరం లో అరికిరేవుల సహకార సొసైటీ నుంచి 20 కోట్ల రూపాయల పంట, స్వల్పకాలిక రుణాలు రైతులకు ఇచ్చినట్టు సొసైటీ అధ్యక్షులు చావా రామకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. రైతులు తాము తీసుకున్న అప్పును సకాలంలో చెల్లించడం ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీ రాయితీ పొందవచ్చని తెలిపారు. 2024-25 ఏడాది రైతులు చెల్లించిన 28 కోట్ల రూపాయల అప్పు పై 3 శాతం వడ్డీ రాయితీ 20 లక్షల 98 వేల 726 రూపాయల 33 పైసల మొత్తాన్ని ఆయా రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని కార్యదర్శి చావా ప్రసాద్ తెలిపారు.

# ప్రమాదకరంగా రోడ్లపై ఇసుక

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు పట్టణంలో ప్రధాన రహదారులకు ఇరువైపుల పడి ఉన్న ఇసుకను తొలగించి ద్విచక్ర వాహనదారులకు ప్రయాణికులకు రక్షణ కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుందర్ బాబు మంగళవారం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ ఏవో అచ్యుతకుమారి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం సుందర్ బాబు మాట్లాడుతూ గోదావరి నుండి ఇసుక తరలిస్తున్న సందర్భంలో అధిక లోడు కలిగిన వాహనాల నుండి రోడ్డుపై ఇసుక జారి పడుతుందని తక్షణం రోడ్డుకి ఇరువైపులా పడి ఉన్న ఇసుకను తొలగించాలని అధిక లోడు నియంత్రణ చేసి ఇసుక రోడ్డు మీద పడకుండా బరకాలతో కప్పి సరఫరా చేయాలని ఇసుక తరలిస్తున్న వాహనాలు అతివేగాన్ని నియంత్రించాలని కోరారు అలాగే ప్రధాన రహదారులు వెంబడి రెండు అడుగుల నుంచి నాలుగు అడుగుల వరకు ఇసుక మట్టితో పేరుకుపోయిన రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని ప్రయాణికులు వాహనదారుల ద్విచక్ర వాహనాలు పడిపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు.



# ప్రభుత్వ భూమిని కాపాడండి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన చిలకల డోన గ్రామ ప్రజలు

**మంత్రాలయం, ఫిబ్రవరి 17**

**నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామం లోని ఎస్సీ కాలనీలో సర్వే నెంబర్ 164, 164జు1, 164సి, 164ఐ1, మరియు 164 ఈ1ఏలో పూర్తి విస్తీర్ణం 1.54 ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా స్వాధీన పరుచుకున్న ప్లాట్లను తొలగించాలని మంత్రాలయం మండల డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్రకు నేపాల్, రత్నం, రంగన్న, సాల్మన్ వినతి పత్రం అందజేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎంక్వయిరీ చేసి ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వభూమిలో 10 మంది పొజిషన్లో ఉన్నారు. 06-0 3- 2020 ఏపీ హైకోర్టును ఆశ్రయించగా పది మందికి అనుకూలంగానే ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ పది మందిలో సుజానమ్మ ,, బుజ్జమ్మ , ఎరుకల శివమ్మ ,గజ్జి భాస్కర్ ఇంటి వరకు ప్రభుత్వ భూమి ఉంది. మూడు సెంట్లు కన్నా ఎక్కువగా ఆక్రమించుకున్నారు. కావున వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమంగా ప్లాట్లు నిర్మించుకున్న ప్లాట్ ను విచారణ చేసి, స్థలము లేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని తెలిపారు. నిరుపేద ప్రజలకు మూడు సెంట్లు ప్లాట్ ఇచ్చి ఇల్లు కట్టించాలని వారు కోరారు. ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, సాల్మను, చార్లెస్, శాంతిరాజు, ప్రకాశం దేవ సహాయం, సంసోను, లాజరు, మహానంది, స్వామి దాసు, కోర్నేలు, లక్ష్మన్న, యాకోబు, ప్రకాశం, ఏసేపు, సామ్ సోను, ప్రభాకర్, రంగప్ప, దేవారం, తేలన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఏబీఎన్ ఆర్ఆర్ కళాశాలలో నులు పురుగుల నిర్మూలన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జాతీయ నులుపురుగుల దినోత్సవం ను పురస్కరించుకొని 1-19 సంవత్సరం ల నిండిన పిల్లలకు అల్బెండజోల్ మాత్రల ను ఆంధ్రా ప్రదేశ్ ప్రభుత్వా ఆదేశాల మేరకు మరియు కొవ్వూరు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సిహెచ్ తెరిసా పౌల్ ఆదేసల మేరకు స్థానిక ఎ బి ఎన్ పీ ఆర్ ఆర్ కళాశాలలో విద్యార్థులకు నులుపురుగుల నివారణ మరియు వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశుభ్రత శుభ్రత మీద అవగాహన కల్పించుట జరిగినది అని ఎం. రాజసులోచన (పీ.హెచ్ ఎన్ ) తెలిపారు. ఈ సందర్భరముగా కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ నులిపురుగులు రాకుండా మనము వక్తిగత శుభ్రతను పాటించాలి అని ముఖ్యముగా స్ట్రీట్ ఫుడ్స్ ను జంక్ ఫుడ్ ను విద్యార్థులు మానాలి అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా రమేష్, ఎం ప్రశాంతి వార్డ్ హెల్త్ సెక్రటరీ మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ వై రవీంద్ర పాల్గొన్నారు.




# రణభేరి కి తరలి వెళ్ళిన ఉపాధ్యాయులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో మంగళవారం నిర్వహించిన రణభేరి 2.0 కి కొవ్వూరు మండల నుండి ఉపాధ్యాయులు తరలివెల్లినట్టు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శులు ఎండి ఇమ్రాన్ భాష డి మహేష్ కె ఏడుకొండలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయులు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కొత్త బడ్జెట్లో ఉద్యోగుల బకాయిలకు, పీఆర్సికి కి సంబంధించి ఎటువంటి కేటాయింపులు గాని, ప్రకటనలు గాని చేయలేదని, విద్యారంగానికి కూడా అరకొర నిధులు కేటాయింపులు చేశారని ధ్వజమెత్తారు.

**దీన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఒక ప్రకటలో తెలిపారు.**

సిపిఎస్ విధానం రద్దుపై ఎటువంటి నిర్ణయం లేదు, ఆర్థిక బకాయిలు చెల్లింపులు,హెల్త్ కార్డులు-మెడికల్ బిల్లుల సమస్యలు పరిష్కారం ప్రధానమైనటువంటి సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సాహసోపేత పోరాటానికి పిలుపునిచ్చిందని మొదటిదశ లో భాగంగా రాష్ట్రంలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,మంత్రులకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, రెండోదశ లో భాగంగా లక్ష పోస్టు కార్డులను ముఖ్యమంత్రి కి పంపించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు..అయిననూ ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడం తోమూడోదశ పోరాటం గా చలో విజయవాడకు 20వేల మంది పైగా ఉపాధ్యాయులతో ఛలో విజయవాడ నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జగన్ అక్రమాస్తుల కేసు

## - ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 నీలగిరి వార్తా ప్రతినిధి**

వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది.

# మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రజలకు**

తాళ్లపూడి వివిధ సేవలు ప్రజలకు అందించటమే భాగంగా తాళ్లపూడి మానవత స్వచ్ఛంద సేవా సంఘం పని చేస్తుందని తాళ్లపూడి మండల మానవత చైర్మన్ సింహాద్రి జనార్ధన్, సంఘ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మానవత సంఘ ఆధ్వర్యంలో లో అన్నదేవరపేట అబ్దుల్ కలాం స్కూల్ నందు మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జనార్ధన్ ప్రారంభించారు. ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలు ను ఉచితంగా పొందే అవకాశం కల్పించటం తో అనేక ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు పొందారు. ఏలూరు ఆశ్రమం నుండి మొబైల్ వెహికల్ లో ఈసీజీ, అబ్డోమిన్, స్కానింగ్, కంటి, పంటి వైద్య శిబిరాలు ను నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మానవత ప్రతినిధులు పాల్గొన్నారు.




# తోట రామకృష్ణ ను సత్కరించిన కాపు నాయకులు

**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తోట రామకృష్ణ గనియమితులైన సందర్భంగా రిటైర్ డీఎస్పీ ప్రముఖ కాపు నాయకులు రావూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణ కాపు సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులతో మాట్లాడుతూ తోట రామకృష్ణ మరాన్ని పదవులు పొందాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం,కాపు నాయకులు చిట్టూరి అన్నవరం,మైపాల రాంబాబు,గంధం సాయి,చిలమకుర్తి బాబీ, కొయ్యల భాస్కరరావు, యేళ్ళ నరసింహారావు, అడ్డూరి సుబ్బారావు,ఇంటి వీర్రాజు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వైజాగ్, తూర్పుగోదావరి జిల్లా, గుంటూరు,గద్వాల్ మరియు ప్రాంతాలకు చెందిన 9 మంది కి ఉచితముగ ఆర్టిఫిషియల్ లింబ్స్ (కాళ్లు) గన్నవరం లోనీ హీల్ సంస్థ సహకారం తో ఇప్పించడం జరిగింది. ప్రయాణ ఖర్చుల నిమిత్తం డాక్టర్ మూర్తి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నరీ నర్సింగ్ హోమ్ తాళ్లపూడి. యాజమాన్య వారు 7 వేల రూపాయలు, బాబు అన్న, ప్రవీణ్ అన్న 3 వేలు సహాయం అందించారు. ఈ కార్యక్రమం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేమూలూరీ రాజకుమార్, వరకుమార్ సార్, ఏ ఎస్ ఓ జోడాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కృత్రిమ అవయవాలు కావలసిన దివ్యాంగులు తమ సంస్థ ను 9391089381 సంప్రదించి నట్లయితే వారికి ఉచితముగ అందిస్తామని తెలియజేశారు.





# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు

## నటి మృణాళ్ ఠాకూర్



సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా

## హే బలవంత్ హీరోయిన్ శివాని నగరం

'ఇది సుహాస్‌తో నా రెండో సినిమా. కెరీర్‌లో నా మూడో సినిమా. ఇంతకు ముందు చేసిన సినిమాలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాను. ఇందులో లైటర్ వెయిన్‌లో సాగే ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. ఎంజాయ్‌చేస్తూ ఈ పాత్ర చేశా. వినోదంతోపాటు ఇందులో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా బావుంటుంది' అని శివాని నగరం అన్నారు. సుహాస్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'హే బలవంత్'. 'హే భగవాన్' అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమాను కొన్ని కారణాల దృష్ట్యా 'హే బలవంత్'గా మార్చారు. గోపీ అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శివాని నగరం విలేకరులతో ముచ్చటించింది. 'వినగానే నచ్చిన కథ ఇది. వినోదంతోపాటు కలర్‌ఫుల్ విజువల్స్, మంచి మ్యూజిక్ కూడా ఇందులో ఉంది. నా పాత్ర, సుహాస్ పాత్ర, నరేష్, వెన్నెల కిశోర్ ఇలా అన్ని పాత్రలూ మిమ్మల్ని నవ్విస్తాయి. సుహాస్ మంచి నటుడు, ఫ్రెండ్లీ కూడా. ఇందులో మా కాంబినేషన్ సీన్స్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. తెలుగు మాత్రమే కాక, ఇతర భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయని, సెలక్టీవ్‌గా సినిమాలు చేస్తున్నాననీ, తమిళంలో రెండు సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలుగులో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని శివాని నగరం తెలిపారు.

# దురంధర్-2 మూవీకి ఆటకం

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా



ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడం విశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్రబృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.